19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 6 జూలై 2025 పేజీలు : 8


## అల్ఫోర్స్‌లో ఘనంగా బోనాల పండుగ ఉత్సవం





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 5:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగ జరుపుకుంటారని ఈ పండుగకు చాలా విశిష్టత ఉన్నదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కృష్ణానగర్, శివవీధిలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఆషాడ మాసం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించినటువంటి ఆల్ఫోర్స్ బోనాల జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ నవదుర్గ చిత్రపటానికి పూలమాల వేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర -మిగతా 2లో

### మెరుగైన వైద్య సౌకర్యాలు

## అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 5:** ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం ఆరవెల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పల్లె దవాఖాన (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)ను రాష్ట్ర ప్రభుత్వ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ దవాఖాన ద్వారా స్థానిక ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు సులభంగా అందుబాటులోకి వస్తాయన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పల్లె దవాఖాన సదుపాయాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు సమర్థంగా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం శారీరక వైకల్యంతో బాధపడుతున్న వ్యక్తులకు మంత్రి స్కూటీ మరియు చెక్కు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, డిఎంహెచ్ఓ డా. ప్రమోద్ కుమార్, తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


### అమర్‌నాథ్

## మార్గంలో ప్రమాదం



**శ్రీనగర్, జులై5(చురకలు న్యూస్):** అమర్‌నాథ్ యాత్రికులు వెళ్తోన్న బస్సులకు ప్రమాదం జరిగింది. వరుసగా ఒకదానినొకటి ఐదు బస్సులు ఢీకొనడంతో 36 మంది యాత్రికులు గాయపడ్డారు. జమ్మూకశ్మీర్లోని రాంబన్ జిల్లా చందర్‌కోట్ వద్ద పహల్గాం బేస్ క్యాంప్‌నకు వెళ్తుండగా ఈ ఘటన చోటు-చేసుకుంది. క్షతగాత్రులను రాంబన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యాత్రికులు అల్పాహారం చేయడం కోసం చందర్‌కోట్ వద్ద వాహనాలు నిలిపిఉంచారు. అప్పుడే ఒక బస్సు నియంత్రణ కోల్పోయి, ఆగిఉన్న వాటిని ఢీకొట్టింది. దాంతో వాహనాలు ఒకదానికొకటి ఢీకొనడంతో యాత్రికులు గాయపడ్డారు. ప్రమాదం జరిగి నప్పటికీ బాధితుల్లో ఎక్కువమంది యాత్రను కొనసాగించడానికే మొగ్గు చూపుతున్నారని రాంబన్ పోలీసు ఉన్నతాధికారి కుల్బీర్‌సింగ్ వెల్లడిరచారు. అయితే కొందరికి గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వారు ఆగిపోవాల్సి వచ్చిందని చెప్పారు. ఇక దెబ్బతిన్న బస్సులను మార్చడంతో యాత్ర ప్రారంభమైనట్లు- చెప్పారు. జుల్కె 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైంది. కట్టుదిట్టమైన భద్రత మధ్య 5,880 మందికి పైగా భక్తుల తొలి బ్యాచ్ బుధవారం జమ్ము నుంచి బయల్దేరింది. సాధారణంగా యాత్రికులు పహల్గాం మార్గంతో పాటు- బాల్తాల్ వీరీదుగా ప్రయాణిస్తుంటారు. ఈ రెండు మార్గాలను ఇప్పటికే 'నో ఫ్లయింగ్ జోన్'గా ప్రకటించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈసారి భద్రతను మరింత పటిష్ఠం చేసినట్లు- జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వెల్లడిరచారు.

- గ్రామాల్లో కొనసాగుతున్న మొహర్రం వేడుకలు
- పులి వేషాలు వేసే వారిని హెచ్చరిస్తూ పోలీసులు ప్రకటన
- జిల్లాలో చర్చానీయాంశంగా మారిన పోలీసుల ప్రకటన





## ఈ టైగర్‌కు ఏమైంది?



తెలంగాణ పల్లెల్లో మొహర్రం (పీర్ల పండుగ) చాలా ప్రత్యేకమైన రీతిలో జరుపుకుంటారు. ఇది మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. హిందువులు, ముస్లింలు కలిసి ఈ పండుగను జరుపుకుంటారు. అయితే మొహర్రం పండుగ సందర్భంగా పులి వేషాలు వేసే వారిని హెచ్చరిస్తూ జగిత్యాల జిల్లా మల్యాల మండల పోలీసులు జారీ చేసిన ప్రకటన చర్చానీయాంశంగా మారింది. తెలంగాణ పల్లెల్లో మొహర్రం ఆచారాల్లో భాగంగా పీర్ల స్థాపన మరియు ఆశూర్ ఖానాలు, మొహర్రం నెల ప్రారంభం నుంచే గ్రామాల్లోని ఆశూర్ ఖానాలను (పీర్ల చావిడి అని కూడా అంటారు) శుభ్రం చేసి అలంకరిస్తారు. ఇక్కడ అలమ్స్ లేదా పీర్లు అని పిలువబడే అమరవీరుల ప్రతీకలను ప్రతిష్ఠిస్తారు. ఇవి కర్బలా యుద్ధంలో అమరులైన ఇమామ్ హుస్సేన్ మరియు ఆయన అనుచరుల చిహ్నాలు. కొన్ని గ్రామాల్లో తరతరాలుగా ఒకే కుటుంబం పీర్లను స్థాపించే ఆచారం ఉంది. తెలంగాణ పల్లెల్లో మొహర్రం ఒక మతపరమైన పండుగలా కాకుండా, మత సామరస్యానికి ప్రతీకగా కనిపిస్తుంది. చాలా గ్రామాల్లో హిందువులే ముందుండి ఈ పండుగను నిర్వహిస్తారు. కొన్ని సాంప్రదాయ కార్యక్రమాలను కూడా హిందువులే చేపడతారు. హిందూ-ముస్లింలు కలసిమెలసి ఈ పండుగను జరుపుకోవడం ఇక్కడి ప్రత్యేకత.

-చురకలు ప్రతినిధి, జగిత్యాల

-మిగతా 2లో

## శ్రీకృష్ణనగర్ బస్తీలో మురుగునీరు పారకం

### మున్సిపల్ అధికారుల తీరుపై కేంద్రమంత్రి ఆగ్రహం

**హైదరాబాద్,జులై 5(చురకలు):** కాలనీల్లో మురుగునీరు ప్రవహిస్తున్నా చర్యలు తీసుకోరా అంటూ.. మున్సిపల్ అధికారులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విరీ ఇంటిముందు ఇలా ఉంటే ఎలా ఉంటుందో ఊహించారా అని అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని శ్రీకృష్ణనగర్ బస్తీలో శనివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. స్థానిక కమ్యూనిటీ- హాల్ సీ బ్లాక్‌లో ఇళ్ల ముందు పెద్ద ఎత్తున మురుగునీరు పారుతుండటంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని స్థానికులు కిషన్‌రెడ్డి ఎదుట వాపోయారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో తీవ్ర ఆగ్రహం చెందిన ఆయన.. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడారు. వెంటనే మురుగు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. 'విరీ ఇంటి ముందు ఇలా మురుగు ఉంటే ఒక్క నిమిషమైనా ఉండగలరా?' అని తీవ్రంగా మందలించారు. వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలన్నారు.

## విశాఖలో కొకైన్ కలకలం

**విశాఖపట్టణం,జుల్కై5(చురకలు):** విశాఖ నగరంలో డ్రగ్స్ కలకలం రేపాయి. 25 గ్రాముల కొకైన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.10 లక్షలు నుంచి రూ.15 లక్షలు ఉంటుందని అంచనా. దీని విక్రయానికి పాల్పడుతున్న దక్షిణాఫ్రికాకు చెందిన థామస్, విశాఖకు చెందిన అక్షయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి రూ.3.6 లక్షల నగదు, కారు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేయండి

### -ఆరు నెలలు దాటినా చిత్తశుద్ధి ఏదీ

### -సిఎం రేవంత్‌కు బిజెపి అధ్యక్షుడు రామ్ లేఖ

**హైదరాబాద్,జుల్కై5(చురకలు):** ఎన్నికల హావిరీలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం తక్షణమే వాటిని అమలు చేయాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికల వేళ ఇచ్చిన హావిరీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని .రామచందర్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీ-లను నమ్మి ప్రజలు ఆ పార్టీకి పట్టం కట్టారని పేర్కొన్నారు. 100 రోజుల్లో 6 గ్యారంటీ-లు అమలు చేసి తీరుతామని చెప్పి.. 600 రోజుల్కైనా అమలు చేయలేదని విమర్శించారు. 6 గ్యారంటీ-ల్లో భాగంగా 63 అనుబంధ హావిరీలను ప్రకటిస్తూ.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క సంతకాలతో ఊరూరా కరపత్రాలు పంచారని ఎద్దేవా చేశారు. అన్ని వార్తా పత్రికల్లో మొదటి పేజీల్లో ప్రకటనలు సైతం ఇచ్చారని గుర్తు చేశారు. అయినప్పటికీ ఏ ఒక్క గ్యారంటీ-ని పూర్తిగా అమలు చేయలేదన్నారు. తమను మోసం చేశారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని రామచందర్‌రావు లేఖలో పేర్కొన్నారు.

## ట్రంప్ సుంకాలకు తలొగ్గుతారు చూడండి

### -పీయూష్ గోయల్ వ్యాఖ్యలకు రాహుల్ కౌంటర్

**న్యూఢల్లీ,జుల్కై5(చురకలు):** ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని.. తన మాటలు నమ్మకపోతే రాసిపెట్టుకోవాలని విపక్షనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేవిరీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. మూడు నెలల క్రితం భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జుల్కై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. సమయం దాటిపోతున్నా ప్రధాని మోదీ సుంకాల తగ్గింపునకు అగ్రరాజ్యంతో ఎటువంటి చర్చలు జరపట్లేదని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ఇలాగే నిశ్శబ్దంగా ఉండి చివరికి ట్రంప్ విధించిన సుంకాలకు తలొగ్గడం తప్ప వేరే దారి ఉండదని వ్యాఖ్యానించారు.

# కేంద్ర మంత్రిగా మరిన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తా

### -బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**చురకలు విలేఖరి వీణవంక జులై 05:** గడిచిన 6 ఏళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.20 వేల కోట్లకుపైగా నిధులను ఖర్చు చేసినట్లు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కేంద్ర మంత్రిగా మరిన్ని నిధులు తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి అగ్రగామిగా తీర్చిదిద్దడమే లక్ష్యం పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల అభ్యున్నతి, సంక్షేమం కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం హుజూరాబాద్ నియోజకవర్గంలో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు స్థానిక బీఆర్స్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్వాగతం పలికారు. ఆయనతో కలిసి జాతీయ ఉపాధి పథకం కింద వీణవంక తో పాటు మండలంలోని పలు గ్రామాలలో రూ.78 లక్షల వ్యయంతో నిర్మించిన 18 అంతర్గత సీసీ రోడ్లను, అట్లాగే జమ్మికుంట మండలంలోని గంగ్రపల్లి, ఇతర గ్రామాల్లో 78 లక్షల వ్యయంతో నిర్మించిన 13 అంతర్గత రోడ్లను ప్రారంభించారు. స్థానిక బీజేపీ నాయకుల నివాసాలకు వెళ్లి ముచ్చటించారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. నేను ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఉంటూ ఎక్కువ నిధులు కరీంనగర్ పార్ల మెంట్ కు తీసుకొచ్చానంటే అవి రోడ్ల కోసమే. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం గత ఆరేళ్లలో మొత్తంగా 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు తీసుకొచ్చిన. అందులో సింహభాగం గ్రామీణ ఉపాధి హామీ, ప్రధానమంత్రి సడక్ యోజన, సీఆర్ఐఎఫ్ కార్యక్రమాల నిధులతోపాటు జాతీయ రహదారుల విస్తరణ కోసమే ఎక్కువ నిధులు తీసుకొచ్చిన. ఎందుకంటే ఏ దేశమైనా, రాష్ట్రమైనా, జిల్లా, గ్రామమైనా రవాణా సౌకర్యాలు బాగుంటేనే అవి బాగుపడతాయి. నేను 5 ఏళ్లు ఎంపీగా ఉన్నప్పుడు రెండేళ్ల కాలాన్ని కరోనా మింగేసింది. అయినా ప్రజల కోసం మోదీగారిని ఒప్పించి భారీ నిధులు తీసుకొచ్చా... ఇప్పుడు కేంద్ర మంత్రిగా ఇంకా నిధులు తీసుకొచ్చే అవకాశం వచ్చింది. మొదటిసారి ఎంపీ అయినప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించడంతో రాష్ట్రమంతా తిరిగాల్సి వచ్చింది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధిలో నెంబర్ 1గా తీర్చిదిద్దడమే లక్ష్యంతో పనిచేస్తున్నా. అందుకోసం స్థానిక ఎమ్మెల్యేలందరితో కలిసి అన్ని గ్రామాలు, మండలాలను అభివృద్ధి చేస్తున్నా...అందులో భాగంగా సిఈఐఆర్ నిధుల కింద 291 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 1341 కిలోమీటర్ల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్లను నిర్మించినము.వీరి వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు నరేష్, బిజెపి పార్టీ , బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అధికారులు పాల్గొన్నారు

# ఈ టైగర్ కు ఏమైంది..?

**మొదటి పేజీ తరువాయి....**

**శోక దినాలు..**

మొహర్రం ముఖ్యంగా షియా ముస్లింలకు శోక దినం. ప్రవక్త ముహమ్మద్ మనవడు ఇమామ్ హుస్సేన్ కర్బలా యుద్ధంలో అమరుడైన రోజును వారు స్మరించుకుంటారు. ఈ సమయంలో మాతమ్ (ఛాతీ కొట్టుకోవడం ) వంటి ఆచారాలను పాటిస్తూ తమ దుఃఖాన్ని వ్యక్తం చేస్తారు.

**పీర్ల ఊరేగింపు..**

మొహర్రం పదో రోజున, ఆషూరా నాడు, పీర్లను గ్రామాల్లో ఊరేగిస్తారు. డప్పు చప్పుళ్లతో, భక్తి శ్రద్ధలతో ఈ ఊరేగింపు సాగుతుంది. ఈ ఊరేగింపులో వేలాది మంది భక్తులు పాల్గొంటారు. కొందరు తమ మొక్కులు తీర్చుకోవడానికి కపడాలు (వస్త్రాలు ), పూల దట్టీలు సమర్పిస్తారు.

**అగ్నిగుండం...**

రాయలసీమ ప్రాంతంలో, అలాగే తెలంగాణలోని కొన్ని గ్రామాల్లో, గున్నం అని పిలువబడే అగ్నిగుండం తవ్వి, దానిలో మంటలు వేస్తారు. భక్తులు తమ కోరికలు (మొక్కుబడులు ) తీర్చుకోవడానికి ఈ అగ్నిగుండంపై నడుస్తారు.

**ప్రార్థనలు, నౌహేలు, మర్సియాలు..**

ఆశూర్ ఖానాలలో రాత్రులలో ప్రార్థనలు, మర్సియాలు (దుఃఖ గీతాలు ), నౌహేలు (విషాద కవితలు ) పఠిస్తారు. ఇవి కర్బలా దుర్ఘటనను, అమరవీరుల త్యాగాలను వివరిస్తాయి.

**అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు..**

మొహర్రం పది రోజుల పాటు పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొంటుంది. అనేక ప్రాంతాల్లో నిత్యం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాత్రులలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తారు.

**సామాజిక ప్రాముఖ్యత...**

మొహర్రం కేవలం మతపరమైన ఆచారం కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను ఏకతాటిపైకి తెచ్చే ఒక సామాజిక ఉత్సవంగా మారింది. వలస వెళ్ళినవారు కూడా ఈ పండుగకు గ్రామాలకు తిరిగి వచ్చి పాల్గొంటారు. తెలంగాణ పల్లెల్లో మొహర్రం అనేది కేవలం ఒక మతపరమైన పండుగ మాత్రమే కాదు, అది త్యాగం, సహనం మరియు మత సామరస్యాన్ని ప్రతిబింబించే ఒక గొప్ప సంప్రదాయం.

**ఈ టైగర్ కు టైమ్ బాగాలేదు.....**

ఏమిటి ఇలా అంటున్నారు టైగర్ ఏమిటి ?టైమ్ బాగాలేక పోవడం ఏమిటీ ? మీరు చదువుతున్నది నిజమే. తెలంగాణ పల్లెల్లో పీరిలా పండుగరోజు పులల వేషం వేసిహాస్యం పుట్టిస్తారు. అనవాయితీగా పూర్వం నుండి వస్తుంది. ఐతే మల్యాల ఎస్ఐ ఇచ్చిన ప్రకటన హెచ్చరిక మాదిరిగా ఉండడంతో చూసివారు మాత్రం భయపడిపోతున్నారు. ఎస్ఐ ఇచ్చిన ప్రకటన ఇలా ఉంది. మల్యాల మండలంలో మొహర్రం సందర్భంగా పెద్దపులి వేషం వేయు వారికి పోలీసుల సూచన అంటూ... మల్యాలలో ఎవరైతే పెద్దపులి వేషం వేయుచున్నారో వారి పూర్తి వివరాలు పోలీస్ స్టేషన్ లో అందజేయాలని, పోలీసులు ఇచ్చే సూచనలను పాటించాలని, మీరు ఏ రోజైతే పెద్దపులి వేషం వేయాలనుకుంటున్నారో ముందే తెలియజేయడం వలన మీకు తగిన భద్రత కల్పించడం జరుగుతుందన్నారు. ఎవరైతే మీ వివరాలు జరిగే సంఘటనలకు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ ఇచ్చిన ప్రకటన జగిత్యాల జిల్లాలో చర్చనీయంశంగా మారింది.

## అల్ఫోర్స్‌లో ఘనంగా బోనాల పండుగ ఉత్సవం

**మొదటి పేజీ తరువాయి...**ప్రజలకు బోనాల పండుగ అత్యంత ప్రీతికరమైనదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో తరాల నుండి అవలంబిస్తున్న ఈ ఘనమైనటువంటి సాంప్రదాయం ఎటువంటి లోటు పాటు లేకుండా కొనసాగించడం చాలా శుభ పరిణామం అని పేర్కొన్నారు. బోనాల ఉత్సవాలు కేవలం పల్లెల్లోనే కాకుండా నేటి కాలంలో ప్రపంచవ్యాప్తంగా దేశ విదేశాల్లో సైతం బోనాల పండుగను ఉత్సాహంగా నిర్వహిస్తూ అమ్మవారికి బోనాలను సమర్పించి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ తమ ప్రేమ ఆప్యాయతలను చూపిస్తున్నారు. మతాలకు అతీతంగా బోనాల పండుగ ఉత్సవాలు వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని అదే సంప్రదాయాన్ని నేటి తరం కొనసాగించడం తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకత అని ఆయన అన్నారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి ఓ తల్లి మైసమ్మ పోచమ్మ తెచ్చామమ్మ బోనం అమ్మ బోనమే మా దైవం నృత్యాలు అందర్నీ ఆకర్షింప జేశాయి. సుమారు 50 మంది విద్యార్థులు వివిధ సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణం సృష్టించారు. ప్రత్యేకంగా పోతురాజుల వేషధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్‌డిఎకు జాతి ప్రయోజనాలే ముఖ్యం

**న్యూఢల్లీ,జులై5(చురకలు):** ఎన్డీఏ ప్రభుత్వానికి జాతీయ ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత అని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సుంకాల విషయంలో ప్రధాని ఓ నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దేశ ప్రజల గురించి పట్టించుకోక పోవడం వల్ల బలహీనంగా మారిన దేశాన్ని బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్నని తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీపై గోయల్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఆ పార్టీ నేతలు జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకున్నారని వ్యాఖ్యానించారు. భారత్‌కు ప్రపంచంలోని ఏ దేశంతో అయినా పోటీ- పడగలిగే సామర్థ్యం ఉందని తాము విశ్వాసిస్తున్నామన్నారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటే మాత్రమే ఏ దేశంతో అయినా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ సంసిద్ధతను వ్యక్తం చేస్తుందని గోయల్ అన్నారు.

# గంగనాల కాలువలో పిచ్చి మొక్కల తొలగింపు



**చురకలు విలేకరి.ఇబ్రహింపట్నం జులై (05):** జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ శివారులోని గోదావరి నది పైన ఉన్న గంగనాల మాటుకాలువ నీటి విడుదల కోసం శనివారం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల గంగన్న అధ్యక్షతన సమా వేశం నిర్వహించుకున్నారు. ఈసంద ర్భంగా గంగనాల ఆయకట్టు రైతుల సాగుకోసం కాలువలో ఉన్న పిచ్చి మొక్కలు,తదితర చెత్తను యంత్రాల సహాయంతో తొలగించారు. గతంలో కాలువలో ఉన్న అపరిశుభ్రత ను తొల గించాలని పలు అధికారుల కు వినతి పత్రం సమర్పించిన ఫలితం లేదని, అభివృద్ధి కమిటీ సుమారు రుపాయలు 30 వేలతో పరిశుభ్రత పనులు చెపట్టింది. దింతో వేములకుర్తి, యామ పూర్, ఫకీర్ కొండాపుర్,మల్లపూర్ మండ లంలోని నడికుట, మెగిలి పెట్,ఓబులాపుర్, సంఘెం శ్రీరాంపుర్,దామరాస్ పల్లి,వాల్గోండ గ్రామలలోని దాదాపు 4 వేల ఎకరాలకు ఈకాలువ ద్వారా సాగు నిరు అందుతుంది. అదివారం గంగనాల నిటిని విడుదల చేయ్యన్నారు.

**ఆయకట్టు రైతులకు సాగుకు ఇక్కట్లు రాకుండా ఉండేందుకు...**

గంగనాల ఆయకట్టు క్రింద ఉన్న పంటపొలాల కు సాగునీటి సౌకర్యం కోసం గ్రామ అభివృద్ధి కమిటీ సహకారం తో యంత్రలతో కాలువ శు భ్రం చేశాం. ఆయకట్టు కు నీటిని విడుదల చేసి పంటపోలాకు గలుమల ద్వార వచ్చెల రైతులకు సమాచారం అందించాం.

**-గుమ్మల గంగన్న గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ (వేములకుర్తి)**

# డా గంగాసాగర్‌ను సన్మానించిన మెట్ పల్లి కురుమ సంఘం



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , జూలై 05 :** పట్టణం ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాజ్యాంగ సవరణలు రాష్ట్ర స్థానిక శాఖల ధ్రువీకరణ జాతీయ కమిటీ మెంబర్ గా ఎన్నికైన డాక్టర్ గంగసాగర్ ను వారి స్వగృహంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా కోట రమేష్ మాట్లాడుతూ జాతీయ కమిటీ మెంబర్ గా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి ఉన్నత పదవులు ఇంకా ఎన్నో సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కురుమ సంఘం అధ్యక్షులు కోట రమేష్, కోట మహేష్, కోట నడిపి సాయి, కోరే రమేష్ కోట కుమార్, కోరే మధు, కోట శ్రావణ్, కోరే గంగాధర్, కోరే రమేష్, గద్దం మల్లయ్య, కోట చిన్న నరసింహులు ,తదితరులు పాల్గొన్నారు

## మృతుడు రాజు కుటుంబానికి

# వేముల సుభాష్ పరామర్శ



**జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చందయ్య పల్లె గ్రామంలో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్ శనివారం పర్యటించారు. ముందుగా ఇటీవల మరణించిన కలమడుగు రాజు కుటుంబాన్ని పరామర్శించి, తల్లి లక్ష్మీని ఓదార్చారు. గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో రాజు కుటుంబానికి అండగా ఉంటా మని హామీ ఇచ్చారు. గ్రామంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని సుభాష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు నర్సాగౌడ్ పాల్గొన్నారు.

## ముగిసిన"వారాహిదేవి" నవరాత్రి ఉత్సవాలు

**జగిత్యాల ప్రతినిధి :** సకల చరాచర సృష్టిని పాలించే సృష్టి స్థితి లయకారిని శ్రీ చక్రవాసిని, శ్రీ లలితమాత సైన్యాధిపతి వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు శనివారం తో ముగిశాయని పొలాస 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితామాత దేవాలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య తెలిపారు.జగిత్యాల రూరల్ మండలంలోని గత నెల26 న పొలాసలో కొలువై ఉన్న లలితమాత ఆలయంలో ప్రారంభమైన వారాహిదేవి నవరాత్రి ఉత్సవాలు రోజుకో విధమైన అలంకారంలో వారాహిదేవి దర్శనమియగా భక్తులు, సుహాసినిలు మూలమంత్రం జపిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.శుక్రవారం కుంకుమ పూజలు, లలితామాత సహస్రనామా పారాయణం గావించారు.9 రోజుల పాటు ఆలయంలో సాయంత్రం వేళలో వారాహిదే విని అందంగా అలంకరించి అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచారు.వారాహిదేవిజి మాల ధారణ చేసిన భక్తులు 9 రోజులుఉదయం, సాయంత్రం పూజ కార్యక్రమాలు చేస్తూ ఏకభుక్తం పాటించి శనివారం విరమణ చేశారు.నవరాత్రుల్లో లలితమత ఆలయం భక్తులతో కిటకిటలాడిందని, అమ్మవారి నామస్మరణతో మారుమ్రోగిందని చెల్లం స్వరూప తెలిపారు.

## వెల్గటూర్ రైతు వేదికలో కంది విత్తనాల పంపిణీ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 5:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ ఆధ్వర్యంలో శనివారం రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేశారు. కంది విత్తనాలు కావాల్సిన రైతులు వారి యొక్క పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు వెంట తీసుకొని రావాలని ఎ ఈ ఓ మౌనిక తెలిపారు.ఈకార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోల్ల తిరుపతి, డైరెక్టర్ జూపాక ప్రవీణ్, మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలుఅనుమాలమంజుల రైతులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీల క్లినిక్‌లను ఆకస్మిక తనిఖీ



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , జూలై 05 :** డా.ఎల్లాల అంజిత్ రెడ్డి మండల వైద్యాధికారి ఆధ్వర్యంలో మెట్టుపల్లి పట్టణ పరిధిలోని ఆర్ఎంపీల క్లినిక్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అంజిత్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎంపీలు పరిధిని దాటి వైద్యం చేయకూడదని రోగులకు సలైన్లు పెట్టడం, ఇంజక్షన్లు చేయడం, అతిగా అనవసరమైన ఆంటీబయాటిక్ లాంటి మాత్రలు వినియోగించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడకూడదని, రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని క్లినిక్ బోర్డుల పైన ప్రథమ చికిత్స కేంద్రము అని మాత్రమే ఉండాలని అన్నారు. ఆర్ఎంపీలు తమ పరిధి దాటి చికిత్స అందించినట్లయితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ తనిఖీల్లో సూపర్వైజర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బాసర త్రిబుల్ ఐటీలో సీట్లు సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థులు




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (05):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి చదివి అత్యుత్తమ మార్కులు సాధించిన అయిండ్ల అమూల్య, పత్తిరెడ్డి హరిణి విద్యర్థులు బాసర త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించారు. గత మాసంలో వెలువడిన పదవ తరగతి పరీక్షల్లో అయిండ్ల అమూల్య 561 మార్కులతో మండల టాపర్గా నిలిచి త్రిబుల్ ఐటీ సాధించగ ,542 మార్కులు సాధించిన పత్తిరెడ్డి హరిణి సీటు సాధించడం జరిగింది. అమూల్యది స్వగ్రామం ఎర్దండి కాగా హరిణి ది ఇబ్రహీంపట్నం మండల కేంద్రం. విద్యార్థులను ప్రిన్సిపల్ ఇల్లెందుల ప్రభాకర్, వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణలత ఉపాధ్యాయులు నరేష్, ఉజ్వల ,మహేష్, రాజేందర్, రాము, శ్రీనివాస్ లు అభినందించారు.

## పేరు గల్లంతు పై విచారణ

### -నోటీసులు జారీ చేసిన ఎంపివో అఫ్జల్ మియా




**చురకలు విలేఖరి, బుగ్గారం, జూలై, 05 :** జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీ ఆన్ లైన్ రికార్డుల్లో ఇంటి యజమాని పేరు గల్లంతు విషయంపై ఈ నెల 8న (మంగళ వారం) మధ్యాహ్నం 2:00 గంటలకు స్థానిక ఎంపీవో కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి అఫ్జల్ మియా విచారణ చేపట్ట నున్నారు. ఈ మేరకు బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పని చేసి పెగడపల్లి మండలం రాజారాంపల్లి కి బదిలీ పై వెళ్ళిన పంచాయతీ కార్యదర్శి నరేందర్ కు నోటీసులు జారీ చేశారు. ఇంటి యజమాని పేరు గల్లంతు తో పాటు మరో రెండు ఇండ్ల ఆన్ లైన్ అసెస్మెంట్ తేదీలలో కూడా తేడా రావడం పై విచారణ జరుపనున్నారు. సంబంధిత అసెస్మెంట్, మ్యుటేషన్, పర్మిషన్ పత్రాల ప్రతులతో సహా విచారణకు హాజరు కావాలని నరేందర్ ను ఆదేశించారు. ఫిర్యాదుదారుడు చుక్క గంగారెడ్డి తో పాటు ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి అక్బర్ ను కూడా ఇట్టి విచారణలో పాల్గొనాలని సూచిస్తూ... నోటీస్ ప్రతులను అందజేశారు.

## విద్యా హక్కు చట్టం అమలు ఎండమావేనా

### -రాచమల్ల రాజు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ సంక్షేమ సంఘం



**చురకలు విలేఖరి, కరీంనగర్, జూలై, 05:** రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశా లల్లో విద్యా హక్కు చట్టం అమలు చేయడం ఎండమా విగా మారిందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు అన్నారు. శనివారం రోజు కరీంనగర్ లోని బీసీ కార్యాలయంలో యువజన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ అధ్యక్షతన బీసి యువజన సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.రాచమల్ల రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చిన నాటి నుండి ప్రైవేట్ పాఠశాలలు విద్యా హక్కు చట్టం అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.ప్రైవేట్ పాఠశాలలు విద్యా హక్కు చట్టం అమలు చేయమని చెప్పిన అధికారులు కానీ ప్రభుత్వం కానీ ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం చాలా బాధాకరమైన విషయమని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా అడ్మిషన్ ఇవ్వాలని చట్టంలో ఉంటే ప్రైవేట్ పాఠశాలలు మాత్రం విద్యార్థుల నుండి అడ్మిషన్ ఫీజ్ వసూల్ చేస్తున్నారని అన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 5:** రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. ధర్మపురి పట్టణ కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సేవలు, ప్రజలకు అందించే విధంగా సదుపాయాలను . రోగులకు అందుతున్న వైద్య సౌకర్యాలపై పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. అధికారులను మెరుగైన వైద్యం అందించాలని, మెడిసిన్ స్టాక్ ఉంచుకోవాలని ఎక్స్పైర్ అయిన మందు



లను వాడొద్దని అధికారులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిర్మాణంలో ఉన్న భవన పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవన నిర్మాణ పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని గదుల నిర్మాణం వేగవంతం చేయాలని, పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుభ్రతను ఖచ్చితంగా పాటించడంతో పాటు అత్యవసర వైద్య పరికరాలను సక్రమంగా అందుబాటులో ఉంచాలని, అవసరమైతే కొత్త పరికరాలను తక్షణమే ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు ఆదేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఇన్చార్జి తహసిల్దార్ సుమన్, వైద్యులు జి.రవి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కండ్లపెల్లి ఎస్టీలకు ఇళ్ళు మంజూరు చేయాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 5:** ఊరికి ఆమడ దూరంలో అడవిలో విసిరేసినట్టు ఉన్న ఎస్టీలకు ఇళ్ళు లేక నాన ఇబ్బందులు పడుతున్నారని వారికీ ఇళ్ళు మంజూరు చేయడమే కాకుండా ఆ తండాకు రోడ్డు, బస్సు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క కు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు మహంకాళి రాజన్న విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క విచారించి అర్హులందరికి తక్షణమే ఇళ్ళు మంజూరు చేయాలనీ జగిత్యాల జిల్లా కలెక్టర్ ను అదేశించారని రాజన్న శనివారం తెలిపారు.జగిత్యాల జిల్లా బీర్



పూర్ మండలం కండ్లపెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గల నాయకపు తండాలో 62 ఎస్టీ కుటుంబాలున్నాయని వారు గుడిసెల్లో జీవనాన్ని సాగిస్తూ ఇళ్ళు లేక, రోడ్డు సౌకర్యం లేక ఎన్నో రకాల ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సీతక్క దృష్టికి తీసుకువచ్చనని రాజన్న తెలిపారు. తండా వాసులు నిత్యావసర వస్తువులు, రేషన్ సరుకులు, జబ్బు పడితే మందులకోసం వేరే గ్రామానికి వెళ్లాలంటే చాలా కష్టపడుతున్నారని వాపోయారు. కిలోమీటర్ కు పైగా దూరం ఉన్నందున రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అలాగే తండాకు బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రికీ దృష్టికి మహంకాళి రాజన్న తీసుకెళ్లారు. ఎస్టీ కుటుంబాలు ఎదురకొంటున్న సమస్యలను విన్న మంత్రి సీతక్క ఇళ్ల నిర్మాణం చేపట్టి, రోడ్డు, బస్సు సౌకర్యం కల్పించేవిధంగా జిల్లా కలెక్టర్ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదేశించారని రాజన్న తెలిపారు.

## ప్రమాణస్వీకారం చేసిన నూతన కార్యవర్గం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 5:** మెట్ పల్లి సిల్వర్ జ్యువెల్లరీ మర్చంట్ అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా అధ్య క్షుడిగా తోగిటి రమేష్, ఉపాధ్యక్షుడిగా బిజ్జారపు రఘునాథ్, ప్రధాన కార్యదర్శిగా కోటగిరి తిరుమల చారి, కోశాధికారిగా తునికి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా వేములవాడ రాజశేఖర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ దురిశెట్టి మనోహర్, టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి, ఎన్నికల అధికారులు డిఎల్ఎన్ చారి నాంపల్లి శ్రీనివాస్ స్వర్ణకార, వ్యాపార సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 5:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ ఈ వీ ఎం గోడౌన్ కేంద్రాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ శనివారం తనిఖీ చేశారు. ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్ కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ బిఎస్. లత, జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ఎలక్షన్ సూపరింటెండెంట్, జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## క్షత్రియ సమాజ్ సంఘ అభివృద్ధికి కృషి



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 5:** కోరుట్ల పట్టణంలోని సోమవంశ సహసర్జన క్షత్రియ సమాజ్ ( పట్కారి ) సంఘ కార్యాలయంలో నూతన సభ్యుల ప్రమాణం స్వీకారం ఘనంగా నిర్వహిం చారు. కాగా సోమ వంశ సహసర్జన క్షత్రియ సమాజ్ సంఘం అధ్యక్షుడిగా ధోండి నందలాల్,ప్రధాన కార్యదర్శి గా శికారి గోపికృష్ణ కోశాధికారిగా జమన్ జ్యోతి రాజేంద్రప్రసాద్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన సభ్యులకు సంఘ సభ్యులు శాలువతో ఆత్మీయ సన్మానం చేసి అభినందనలు తెలిపారు.అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కి మీ అందరి సహాయ సహకారాలతో నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు శికారి విశ్వనాథం శికారి విజయ్, గంటెడి శ్రీనివాస్ జమన్ జ్యోతి శ్రీనివాస్ బచ్చావల సంజీవ్ బదాం పురుషోత్తం, చాప్ల లక్ష్మీనారా యణ,బచ్చువాల కిషన్, గంగా మోహన్ బచ్చువాల శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని కలిసిన బిజెపి నాయకులు చిలకమర్రి



**జగిత్యాల:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ నూతన అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన రామచంద్ర రావు ను శనివారం బిజెపి జగిత్యాల జిల్లా బిజెపి నాయకులు, సీనియర్ న్యాయవాది చిలుకమర్రి మదన్ మోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామ చందర్ రావు కు పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 5:** జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ కార్యాలయంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్ ను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఎల్.రమణ సూచన మేరకు ఎల్.జీ రాం హెల్త్ కేర్, వెల్ఫేర్ సొసైటీ ద్వార మంగళవారం 9 గంటల నుండి 1 గంట వరకు శుభమస్తు ఫంక్షన్ హాల్ టౌన్ హాల్ లో అపోలో రిచ్ హాస్పిటల్ వారిచే నిపుణులైన వైద్యుల ద్వారా ఉచిత మెగా వైద్య శిబిరంను నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అనంతరం నాయకులు హెల్త్ కేర్ సొసైటీ ద్వారా నిర్వహిస్తున్న పోస్టర్ ను ప్రధాన కార్యదర్శి ఆయిల్నేని సాగర్ రావు, వైస్ ప్రెసిడెంట్ గట్టు సతీష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉన్నారు.

## విద్యార్థినికి సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 5:** బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విశ్వనాథుల వాగ్దేవిని శనివారం మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం మెట్ పల్లి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు, కార్యదర్శి ఎల్మి రవి, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, చిట్టిమిల్లి శ్రీనివాస్, మహిళా మండలి అధ్యక్షురాలు పుల్లూరి మధుమిత, మైలారపు సంతోషినీ, ఆరుగుల భూలక్ష్మీ, బండారి రాధిక, కోట ధనలక్ష్మి,ఎల్మి జ్యోతి, చిట్టిమిల్లి సురేఖ, జొన్న చర్విత, పడిగెల హారిక పాల్గొన్నారు.

## కొనసాగుతున్న 100 రోజుల కార్యక్రమం

**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 5:** తెలంగాణ ప్రభుత్వ ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. మున్సిపల్ కమిషనర్ రవీందర్ స్వయంగా పలు వార్డుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను, డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించారు. ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త, హానికారక చెత్త గురించి అవగాహన కల్పిస్తూ, పరిశుభ్రతపై దృష్టిసారించారు. 23వ వార్డులో మిషన్ భగీరథ నీటి సరఫరా క్లోరినేషన్ స్థాయిలను తనిఖీ చేసి అవసరమైన సూచనలు చేశారు. మురికి కాలువలను శుభ్రం చేయడంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కల్ని తొలగించడం జరుగుతోందన్నారు.డీఈ సురేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, పర్యవేక్షకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిఎం కిసాన్ పథకానికి కేవైసి తక్షణం పూర్తి చేయాలి.




**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 5 :** ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్ నిధి పథకం ద్వారా అర్హత కలిగిన రైతులకు ప్రతి సంవత్సరం రూ.6,000 ఆర్థిక సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తోందని, ఈ పథకం ప్రయోజనాలు పొందేందుకు రైతులు తమ ఆధార్ నంబర్ ను బ్యాంక్ ఖాతాతో లింక్ చేయాలని,ఎలక్ట్రానిక్ కేవైసి, ఈ కేవైసి, ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారులు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో సూచించారు.ప్రస్తుతం జిల్లాలో 4,382 మంది రైతుల బ్యాంక్ ఖాతాలు ఆధార్ లింక్ కాలేదని, 2,559 మంది రైతులు ఈ కేవైసి పూర్తి చేయలేదని,ఈ లోపాల వల్ల పియం కిసాన్ నిధుల విడుదలకు ఆటంకం ఏర్పడుతోందన్నారు. రైతులు తక్షణమే మీ బ్యాంక్ లో స్థానిక వ్యవస్థాయవస్థిరణ అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలు పూర్తయిన రైతుల ఖాతాల్లో మాత్రమే రాబోయే పీఎం కిసాన్ వాయిదాలు జమ అవుతాయని. రైతులు గమనించి త్వరగా తమ తమ బ్యాంక్ లో ఆధార్ లింకు చేయించుకోవాలని జగిత్యాల జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

## పరామర్శించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 5.:** పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.అరెల్లి శంకరయ్య గౌడ్ మృతి చెందగా పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.తన వ్యక్తిగత డ్రైవర్ ఆరేల్లి శివాజీ తండ్రి గారైన అరెల్లి శంకరయ్య గౌడ్ శుక్రవారం సాయంత్రం అనారోగ్యం కారణంగా హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మరణించడంతో శనివారం రోజున ఓదెల మండలం శానగొండ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి శంకరయ్య ప్రార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి సంతాపన్ని తెలియజేయడం జరిగింది..

## గిన్నిస్ బుక్ రికార్డు పత్రాన్ని మెడల్ ను అందజేసిన బండి సంజయ్,కౌశిక్ రెడ్డి



**చురకలు విలేఖరి వీణవంక జులై 05:** వీణవంక మండల కేంద్రానికి చెందిన బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ కుమార్తె బత్తిని సహశ్రీ, , వేముల సరివిక, కాసర్ల లాస్య, గత సంవత్సరం హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో ముగ్గురు పిల్లలు ఒకే నృత్యంతో అందరినీ ఆశ్చర్యపరచడం జరిగింది.కూచిపూడి కి ఉన్నటువంటి ప్రత్యేకతను , ప్రదర్శించినందుకు ముగ్గురు పిల్లలు , గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించు కోవడం గమనార్హం అన్నారు.వీణవంక మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ , స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చిన్నారులను శాలువాతో సత్కరించడం జరిగింది. శనివారం ఈ సందర్భంగా గిన్నిస్ బుక్ రికార్డు వారు ఇచ్చిన పత్రాన్ని మెడల్ ను అందించడం జరిగింది.

# కామ్రేడ్ దామోదర్ లొంగిపోతున్న వార్తల్లో వాస్తవం లేదు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 5 :** తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు జూన్ 1వ తేదీన దామోదర్ లొంగిపోతున్నట్లు దిన పత్రికలలో, సోషల్ మీడియాలలో విస్తృత ప్రచారం చేసారని, మీడియా చేసిన ఈ ప్రకటనలలో ఎలాంటి వాస్తవం లేదని భారత కమ్యూనిస్ట్ పార్టీ అధికార ప్రతినిధి జగన్ శనివారం ఒ ప్రకటన విడుదల చేశారు. పోలీసులే కావాలని ఉద్దేశ పూర్వకంగా ఈ దుష్ప్రచారం చేస్తున్నారు. గతంలో కూడా దామోదర్ ఎన్కౌంటర్లలో చనిపోయినట్లు లేదా లొంగిపోతున్నట్లు అనేక సార్లు ప్రచారం చేశారని, విప్లవ ప్రజలను గందరగోళ పరచడానికి మానసిక యుద్ధంలో భాగంగానే ఈ దుష్ప్రచారం కొనసాగు తోందన్నారు.ఇటీవల తమ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరుతో 26.06 2025న మంత్రి సీతకు పై వచ్చిన పత్రిక ప్రకటనకు మా పార్టీకి ఎలాంటి సంబధం లేదన్నారు. అదే విధంగా కేంద్ర (బీజేపీ) ప్రభుత్వం మావోయిస్టు పార్టీ పై కొనసాగిస్తున్న పాశవిక ఆపరేషన్ కగార్ ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నదని, ఎన్కౌంటర్ లు ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నదన్నారు. మావోయిస్టు పార్టీ సమస్య సామాజిక, రాజకీయ సమస్యని, అణిచివేతల ద్వారా మావోయిస్టు పార్టీని నిర్మూలించడం సరైనది కాదనీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంగతి ప్రజలందరికీ తెలిసిందే. ఇది ఇలా ఉంటే తెలంగాణలో మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు లేకపోయినప్పటికీ పోలీసులు. మాత్రం మావోయిస్టు పార్టీకి ప్రజలు ఎలాంటి సహకారాన్ని అందించకూడదని, సహకరించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మావోయిస్టు పార్టీ వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్ జిల్లాలలో అమాయక ఆదివాసి ప్రజలను పోలీస్ స్టేషన్ లకు పిలిచి బెదిరింపులకు గురి చేస్తున్నారని, ఇది తెలంగాణ ప్రజలు గమనించాలని తెలియజేస్తున్నామని ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 5 :** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని ప్రోత్సహించాలని, వనమహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వివిధ శాఖల అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, వనమహోత్సవం కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులు వెంటనే నిర్మాణాలు ప్రారంభించేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన లబ్దిదారులు నిర్దేశిత గడువులోపు నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్దిదారులు ఇంటి పనులు వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెను వెంటనే ప్రభుత్వం అందించే సహాయాన్ని లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయిస్తామన్నారు. వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు పూర్తి బాధ్యతలు తీసుకోవాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత, పిడి డిఆర్డిఏ రఘువరణ్, హౌసింగ్ డిఈ భాస్కర్, డిపివో మదన్మోహన్, ఎంపిడివోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హరితహారంలో పళ్ళు, పూల మొక్కలు ప్రజలకు అందజేయండి



**చురకలు విలేఖరి హుజురాబాద్, జూలై, 05 :** గత ప్రభుత్వం హరితహారంలో ఏ ఒక్క చెట్టుకు ఒక పండు కాదు పనికిరాని చెట్లను నాటడం వలన అవి ఎటువంటి ఉపయోగం లేదు కనుక ఇప్పుడు ఈ వర్షాకాలంలో ఈ ప్రభుత్వం హరితహారం లో గ్రామీణ ప్రాంతాలలో పట్టణాలలో జిల్లా కేంద్రాలలో మండలాలలో అన్ని ప్రాంతాలలో హరితహారం లో మామిడి పండ్ల చెట్లు జామ చెట్లు దానిమ్మ చెట్లు రెగ్గాయలు సపోటా అల్లరేడి పళ్ళు వివిధ రకాల పువ్వుల చెట్లు నాటినట్టయితే చాలా బాగుంటుంది చూడడానికి కూడా చాలా అందంగా ఉంటుంది ఈ మధ్యకాలంలో అన్ని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న గుట్టలను బాంబులతో పేల్చడం వలన అక్కడ నివసిస్తున్న కోతులు వివిధ రకాల పశువులు అన్ని పట్టణాల గ్రామీణ ప్రాంతాలలో వచ్చి నివసిస్తున్నాయి అలాంటి పశువులకు తినడానికి ఎటువంటి పండ్ల చెట్లు లేక గ్రామీణ ప్రాంతాలలో పట్టణ ప్రాంతాలలో కోతులు ఇళ్లపై వారి ఇండ్లలో ఉన్న అన్ని రకాల వస్తువులను చెదరచిదిరి వండిన రొట్టెలను అన్నం అలాంటి అన్ని వస్తువులను ఎత్తుకొని పోవడం జరుగుతుంది ఆ కోతులను ఏ మున్సిపల్ అధికారులు కూడా అరికట్టే పరిస్థితి లేదు ఎటువంటి తిండి లేక ఆ కోతులు మనుషుల మీద దాడి చేసి గాయపరచడం కరవటం మరికొన్ని ప్రాంతాలలో కోతుల భయానికి వారి యొక్క సొంత ఇండ్ల మీద నుండి కింద పడి ప్రజలు మరణించిన సంఘటనలు కూడా ఉన్నాయి ఒకొక్క గ్రామీణ ప్రాంతాలలో 500 నుండి 1000 వరకు కోతులు నివసిస్తున్నాయి కనుక కోతులను దృష్టిలో ఉంచుకొని మరి ప్రజలకు అందరికీ దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు నిర్వహించే హరితహారంలో మామిడి చెట్లు జామ చెట్లు దానిమ్మ చెట్లు రెగాయల చెట్లు సపోటా అల్లరేడి పండు వివిధ రకాల పువ్వుల చెట్లను నాటినట్టయితే చాలా బాగుంటుందని హుజురాబాద్ డివిజన్ మస్జిద్ ఈద్గ ఖబరస్థాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ జమ్మికుంట హుజురాబాద్ హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్లతో పాటు అధికారులకు విజ్ఞప్తి విజ్ఞప్తి చేస్తూ ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ యొక్క హరితహారం లో ముస్లింల ఖబరస్థాన్ మరియు హిందువుల స్మశాన వాటిక క్రైస్తవుల స్మశాన వాటిక సిక్కుల స్మశాన వాటిక ఆవరణలో కూడా వివిధ పువ్వుల రకాల చెట్లను కూడా హరితహారం లో నాటినట్టయితే చాలా బాగుంటుంది అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు ఇటు పశు వులకు కానీ ప్రజలకు కానీ ఎవరికి కూడా అక్కరాన్ని చెట్లను నాటకండి ప్రతి ఒక్కరికి అవసరం వచ్చే లాంటి పండ్ల చెట్లను వివిధ రకాల పువ్వుల చెట్లను నాటినట్టయితే ఇటు పశువులకు మరియు ప్రజలకు ప్రతి ఒక్కరికి చాలా బాగుంటుంది అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అడవి శాఖ మరి మున్సిపల్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రీన్ ఇండియా కార్యక్రమం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 05 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోనీ స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో గ్రీన్ ఇండియా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ఎల్లారెడ్డి పేట ఎస్సై రాహుల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో పండ్ల మొక్కలు ,పూల మొక్కలు నాటారు.ఈ సందర్భంగా రాహుల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన ఇంటి ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించ డానికి మొక్కలు ఎంతగానో దోహదపడతాయని పాఠ శాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి తెలిపారు.శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏ.జీ.ఎం. ముద్ర కోల రాజు ,ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ నూరి, గడిఎన్ రవీందర్ సి బ్యాచ్ ఇన్చార్జి ఓదేలు, ఇన్చార్జి లు దివ్య, పూర్ణిమ, ఏ.వో పాల్గొన్నారు.

## బేగంపేట విద్యార్థినిలు ఐఐటి కి ఎంపిక.





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్  జూలై 5.:** రామగిరి మండలం బేగంపేట జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఇద్దరు విద్యార్థులు ఐఐటీకి ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు మల్క రామ్ కిషన్ రావు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేగంపేటలో గత సంవత్సరం 10వ తరగతి పూర్తి అయిన విద్యార్థులలో ఇద్దరు పాగాల రసిత మరియు శ్రీమంతుల లోహిత ఇద్దరికీ బాసరలోని ఐఐఐటి ఆరు సంవత్సరాల కోర్సులలో  సీటు లభించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్క రామ్ కిషన్ రావు తెలియజేశారు ప్రభుత్వ పాఠశాలలో నే నాణ్యమైన విద్య లభిస్తుందని ఉపాధ్యాయులందరూ ఎంతో అంకిత భావంతో పనిచేస్తున్నారని తెలిపారు ఈ ఇద్దరు విద్యార్థులు రామగిరి మండలం లో ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచారని తెలియజేశారు కావున తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఈ సందర్భంగా కోరినారు ప్రభుత్వ పాఠశాలలోనే చదివితే ఐ ఐ ఐ  టి లాంటి కోర్సులలో చదివే అవకాశం లభిస్తుందని అన్నారు ఇద్దరు విద్యార్థులను పాఠశాలలోని ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## గ్రామాల్లో మొహర్రం చిన్న సరిగతి వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్  జూలై 5.:** మొహరం నెల సందర్భంగా శనివారం చిన్న సరిగతి వేడుకలు కమాన్ మండలంలో  జరిగాయి. గత వారం రోజులుగా వివిధ గ్రామాల్లో పీరీలను ఆశిర్ ఖానాల్లో  ప్రదేశింపజేశారు. శనివారం 8వ రోజు చిన్న సరిగమతి సందర్భంగా గ్రామాల్లో ఊరేగించారు. ఈ వేడుకలు కమాన్ పూర్, గుండా రం, జూలపల్లి ,రొంపిగుంట ,పేరా పల్లి, పెంచికలపేట్, తదితర గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. కాగా ఆదివారం  తమ తమ ఇండ్లలో బెల్లం పానకం తయారు చేసి ఆయా గ్రామాల్లోని మసీదుల వద్ద పీడీలకు సమర్పిస్తారు. సోమవారం పెద్ద సరగతి వేడుకలతో గ్రామాల్లో మొహరం వేడుకలు ముగియనున్నాయి. గత వారం రోజులుగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో భక్తులు కుల మతాలకతీతంగా పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘంకు స్థలం కేటాయించాలని వినతి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) జూలై 5:** మంథనిలో మచ్య సహకార స్థలం కేటాయించాలని పలువురు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి జిల్లా శ్రీధర్ బాబును కోరారు. ఫిష్ పాండ్ స్థలం మత్స్య పారిశ్రామిక సంఘం కు కేటాయించాలని తెలంగాణ ఐటి,  పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మత్స్య పారిశ్రామిక సంఘం సెక్రటరీ గుండ రాజు, మత్స్య పారిశ్రామిక సంఘం నాయకులు శనివారం కలిసి వినతిపత్రం సమర్పించారు. మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో 202 మంది సభ్యులు చేపలు పట్టే వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నామని, ప్రభుత్వం ఫిష్ సాండ్ కోసం మంథని అయ్యగారి చెరువు వద్ద ఎకరం 38 గుంటలు కేటాయించిందని, ఈ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా అన్యక్రాంతం అవుతుందని వారు తెలిపారు. మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘంకు కేటాయించి, చేప పిల్లల పెంపకం కేంద్రం మంజూరు చేయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు అట్టెం రాజు, సుంకరి జగదీష్, సబ్బని సమ్మయ్య, తీగల సమ్మయ్య, అంకరి కుమార్, గంధం వెంకటస్వామి, పోతరవేణి నడిపి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

# సింగారంలో పీర్ల పండుగ సంబురాలు

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 5  : ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామంలో మొహర్రం పర్వదినం పురస్కరించుకొని కుల మతాలకు అతీతంగా గ్రామాల్లో పీర్ల పండుగ సంబరాలను  శనివారం ఘనంగా జరుపుకున్నారు. దర్శవలి ఉర్సు ఉత్సవాల నిర్వాహకులు అజీజ్ బాయి తాత ముత్తాతల నుండి పీర్ల పండుగ  ఆనవాయితీగా వస్తుంది. హిందువులు. ముస్లిం సోదరులు, కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి ఆనందంగా జరుపుకున్నారు .



మొహర్రం సందర్భంగా గ్రామాల్లో పీర్ల ఊరేగింపు డప్పు చప్పుళ్ల మధ్య వీధి వీధిన తిరుగుతూ పీర్లను ఊరేగించారు. సాయంత్రం మసీదు వద్ద ఆల్వా ఆటలు ఆడుతూ 'అసైదులా హోరతి' పాటలు పాడుతూ పీర్ల పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా  ఆజీజ్ బాయి ఆద్వర్యంలో  శనివారం సింగారం గ్రామంలో, దర్శావలీ దర్గా వద్ద పత్యేక పూజలు చేశారు  ఈ సందర్భంగా  పాల్గోన్న ప్రజలు మలీదా ప్రసాదాన్నిపీర్ల కు  సమర్పించు కున్నారు. ఈ సందర్భంగా ఆజీజ్ బాయి  అన్నదానం, చేశారుపాయశం, మలీదా  పంపిణి చేశారు.

### కూతురు బర్త్ డేకు

## స్ఫూర్తిదాయకమైన నిర్ణయం..!



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 5.:** గోదావరిఖని పవర్ హౌజ్ కాలనీకి చెందిన కాంపెల్లి జయ, ఆమె కుమారుడు శివ గణేష్ స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. జయ కూతురు సుప్రియ బర్త్ డే సందర్భంగా జయ తోపాటు కొడుకు శివ గణేష్ కూడా మరణానంతరం నేత్ర , అవయవాలను దానం చేయడానికి అంగీకారాన్ని ప్రకటించారు. శనివారం వారి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్. లింగమూర్తి, మహిళా ప్రతినిధిరాలు శశికళకు వారి అంగీకార పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారికి ఆర్గాన్ డోనర్ కార్డులతోపాటు అభినందన పత్రాలను అందజేశారు. డీఎంఎల్టీ కోర్సు చేస్తున్న శివ గణేష్ తీసుకున్న నిర్ణయాన్ని అగీకరిస్తూ, తల్లి జయ కూడా ముందుకు రావడం పలువురికి ఆదర్శంగా నిలిచారని లింగమూర్తి, శశికళ కొనియాడారు. తల్లి, కొడుకును సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు తదితరులు అభినందించారు.

### మంత్రి శ్రీధర్ బాబుకు

## గంగాదేవి బోనాల ఆహ్వానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 5 :** గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఈనెల 16న బుధవారం మంథనిలో నిర్వహించనున్న గంగాదేవి బోనాలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ప్రత్యేక ఆహ్వాన పత్రిక ద్వారా ఆహ్వానించారు. శనివారం మంథని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగపుత్ర సంఘం నాయకులు మంత్రి శ్రీధర్ బాబును ఘనంగా సన్మానించి ఆహ్వాన పత్రికను అందజేశారు ఈ కార్యక్రమంలో గంగా దేవి బోనాల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు గంధం వెంకటస్వామి సభ్యులు అంకరి ప్రకాష్, మర్రి రఘు,  సొల్ల స్వామి, అటికెటి కోటేశ్వర్, అటికేటి నరేష్, మోసం నరసయ్య, అంకరి లింగయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### బదిలీ పై వెళుతున్న

## అధికారికి ఆత్మీయ సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 5 :** శనివారం జియం కార్యాల యంనందు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లో సీనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న  బి.కళ్యాణ్ మణుగూరు ఏరియాకు బదిలీపై వెళుతున్న సందర్బంగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు  ఇతర అధికారులు  ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జి.యం లు మాట్లాడుతూ ఏరియాలో సీనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ గా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న బి. కళ్యాణ్ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో వారు అందించిన సేవలు మరువ లేనివని, విధి నిర్వహణలో నీతితో, అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారని, మున్ముందు అదే పనితీరు కనబరిచి మంచి పేరు సంపాదించాలని కోరారు. ఎస్వోటు జియం  యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ విభాగాధి పతులు చంద్రశేఖర్, సుదర్శనం, జనార్ధనరెడ్డి, ఐలయ్య, రాజేశ్వరి, పాల్గొన్నారు.

## ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 5. :** సింగరేణి సంస్థ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. శనివారం  స్థానిక విటిసి లోని స్కిల్ డెలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ నందు  సింగరేణి సంస్థ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో 30 మంది అభ్యర్థులకు రెండు వారాల పాటు నిర్వహించిన ఉచిత సోలార్ టెక్నీషియన్ నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని, శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్ లను అందశేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం కూడా ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని, సమీప గ్రామాల అభివృద్ధి కోసం ఉపాధి అవకాశాలు పెంచడానికి సింగరేణి సంస్థ సిఎస్ఆర్ లో బాగంగా ఈ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, భవిష్యత్తు లో సోలార్ విద్యుత్ కు చాలా ప్రాధాన్యత ఉందని, ఈ స్కిల్ డెలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో సుమారు 38 కోర్సు లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందనీ, వీటిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని, స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా బలోపేతం కావలని అన్నారు. కార్యక్రమంలో ఎస్వోటుజియం బండి సత్య నారాయణ, మేనేజర్ సుజీత్, డివై ఎస్ఇ శ్రీనివాస్, శిక్షకులు అశోక్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి రమ్మంటే భయమెందుకు

**-చర్చలంటే ప్రెస్ క్లబ్‌లో పెడతారా**
**-కెటిఆర్, హరీష్ సెకండ్ బెంచ్ లీడర్స్**
**-బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ జగ్గారెడ్డి**



**హైదరాబాద్,జూలై5(చురకలు):** తీవ్ర విమర్శలు, ప్రతివిమర్శలతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కుతున్న క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో చర్చ జరగాలన్న సీఎం రేవంత్ రెడ్డి పిలుపుపై బీఆర్ఎస్ నేతలు చర్చకు భయపడుతున్నారని, అసెంబ్లీని తప్పించుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణలో విచిత్రమైన పరిస్థితి కనిపిస్తోంది. ప్రతిపక్ష పార్టీలు అధికార పక్షాన్ని అసెంబ్లీ పెట్టాలని కోరుతాయని, కానీ అందుకు విపక్ష బిఆర్ఎస్ సిద్ధంగా లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ పెడతా, ప్రతిపక్ష నాయకుడు రావాలి అంటున్నాడు, కానీ కెసిఆర్ అందుకు సిద్ధంగా లేడని జగ్గారెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ చర్చను పక్కనపెట్టి ప్రెస్ క్లబ్‌కు, బోట్స్ క్లబ్‌కు రావాలని కేటీఆర్ పిలవడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. ఇంకా రెండు రోజులు గడిస్తే... కల్లు దుకాణం దగ్గర రా అంటాడేమో కేటీఆర్, అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడి స్థానంలో సెకండ్ బెంచ్ నాయకులు మాట్లాడుతుండటాన్ని కూడా జగ్గారెడ్డి తీవ్రంగా ఖండించారు. కేటీఆర్, హరీష్‌రావు లాంటి నేతలు మొదటి బెంచ్‌కు చెందకుండా సెకండ్ బెంచ్‌లో ఉంటూ మాట్లాడుతున్నారు. అసలు అసెంబ్లీలో చర్చకు రావాలంటే వీళ్లెందుకు మధ్యలో వస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్, కేసీఆర్ గతంలో ఆంధ్రావారిపై చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, ఇప్పుడు వారి తీరుపై ప్రశ్నించారు. 'ఆంధ్రోళ్లను తిట్టింది నువ్వే. కాళ్లకు ముళ్ళు గుచ్చుకుంటే నోటితో తీయమన్నది కేసీఆర్. కానీ ఇప్పుడు నీళ్లను దొంగతనం చేసినవాళ్లను ఇంటికి పిలిచి విరీటింగ్ పెడుతున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పాలన కొనసాగిందని, ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఆరోపించారు. మా ఫోన్లు వింటూ విరీరు పరిపాలించారు. ఇప్పుడు అదే విరీ ఇంట్లో జరిగితే కోపం రాకుండా ఉంటుందా? అని ప్రశ్నించారు. ఇక చంద్రబాబు, కేసీఆర్ మధ్య సంబంధాన్ని గుర్తు చేస్తూ... 'కేసీఆర్ కూడా చంద్రబాబుకే శిష్యుడు. ఇద్దరూ యూత్ కాంగ్రెస్‌లో పనిచేశారు. రేవంత్ విరీద చంద్రబాబు కోవర్ట్ అన్న ఆరోపణల ముందు.. విరీ గతాన్ని కూడా గుర్తు పెట్టుకోండని అంటూ విమర్శలు చేశారు. కేసీఆర్ పాలనలో చేసిన పద్ధతులకు రేవంత్ ఇంకా ఓపికగా స్పందిస్తున్నారని, ఆయన గడ్డం పట్టుకుని మాట్లాడుతున్నారు. అసెంబ్లీలో చర్చ చేద్దామంటే... బయట వేదికలు ఎందుకని అన్నారు.

# డెడ్ అయిన పార్టీ డెడ్‌లైన్లు పెట్టడమేంటి?



**హైదరాబాద్,జూలై 5(చురకలు):** కేటీఆర్ గుర్తింపు సమస్యతో బాధపడుతున్నాడని, ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లో చర్చిద్దాం రా అంటే...ప్రెస్ క్లబ్ కు రమ్మనడం ఏంటని మంత్రి సీతక్క సెటైర్ వేశారు. మంత్రి సీతక్క ప్రజా భవన్‌లో విరీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌కు కేటీ-ఆర్ స్పందించిన తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ కు కేటీ-ఆర్ కు అర్థం కానట్లు- ఉందని, విదేశాలలో ఉన్న కేటీఆర్ తెలంగాణకు వచ్చినట్లు- చెప్పేందుకే ప్రెస్ విరీట్ పెట్టినట్టుగా ఉందన్నారు. ప్రజలు ఎమ్మెల్యేలుగా ఎన్నుకున్నది ప్రెస్‌క్లబ్ లో చర్చించడానికి కాదని, అసెంబ్లీలో చర్చించ మంటే.. ప్రెస్ క్లబ్ కు రావాలని కోరడం ఏంటని ఆమె అన్నారు.

## ప్రభుత్వం ఇకనైనా ఎరుకల అభివృద్ధికి భాధ్యతాయుతంగా చర్య లు చేపట్టాలి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 05 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా ఎరుకల కులస్తుల అభివృద్ధికి భాధ్యతాయుత మైన చర్య లు చేపట్టాలని తెలంగాణ ఎన్నికల సంఘం అధ్యక్షులు కోనేటి పోచయ్య డిమాండ్ చేశారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో తెలంగాణ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు, . ఈ సందర్భంగా ఎరుకల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఎరుకుల కులస్థులు అనాదిగా నిరాదరణ కు గురవుతున్నారన్నారు. ప్రభుత్వాలన్ని వారికి ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలు ప్రకటనలకే పరిమితం అవుతున్నాయే తప్ప ఆచరణకు నోచుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఎరుకల కులస్తుల గురించి పట్టించుకోవాలని వారు కోరారు. ప్రతినిధులు సావిత్రి, నరేష్, శివ, ఉప్పలయ్య, మల్లయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న సింగరేణి క్వార్టర్లకు మరమ్మతులు చేయండి



**చిలకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 5.:** రామగిరి మండలంలోని సింగరేణి ఆర్జీ-3 ఏరియాలో కార్మికుల నివాసంగా ఉన్న టీ2 క్వాటర్స్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. పైభాగం కూలిపోయి ఇండ్లలో పడిపోతుండటంతో, అక్కడ నివసిస్తున్న సింగరేణి కార్మికులు తీవ్రమైన ఇబ్బందులకు లోనవుతున్నారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని, పన్నూర్ గ్రామ పంచాయతీ మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ ఈ రోజు సింగరేణి ఆర్జీ-3 ఏరియా జీఎం కార్యాలయం లో జీఎం నరేంద్ర సుధాకార్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.వెంటనే టీ2 క్వాటర్స్ కు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని కోరుతూ అందజేసిన వినతిలో, “బిల్డింగ్ పైభాగం పూర్తిగా సరిగా లేక, పైభాగం విరిగి ఇండ్లలోకి పడిపోతుండటంతో కార్మికులు భయంతో జీవిస్తున్నారు. వెంటనే సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలి” అని మహేష్ పేర్కొన్నారు.కార్మికుల సౌకర్యం కోసం ఎప్పటికప్పుడు స్పందించేలా చూడాల్సిన అవసరం ఉందని, ఈ వినతితో అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ముస్త్యాల జిపికి నిధులు మంజూరు

**-మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన లావణ్య**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ రామగిరి జులై 5 :** రామగిరి మండలం ముస్త్యాల గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ గ్రామానికి మరిన్ని అంతర్గత రోడ్లకు నిధులు కేటాయించాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు. మంత్రి శ్రీధర్ బాబు హయాంలో మంథని నియోజక వర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కేవలం శ్రీధర్ బాబు మాత్రమేనని స్పష్టం చేశారు.

## బ్రెయిన్ స్ట్రోక్‌తో విద్యార్థిని మృతి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 05 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన విశ్వనాథుల పూర్ణచందర్ కవిత దంపతుల కూతురు సాత్విక ఇంటర్మీడియట్ చదువుతుంది రెండు రోజుల క్రితం అనారోగ్యానికి గురికావడంతో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని హాస్పిటల్ కు చికిత్స కోసం తరలించారు అక్కడ వైద్యుల బృందం వైద్యం అందిస్తుండగానే మెదడులో రక్తం గడ్డకట్టి ఉండడంతో సడన్గా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి చనిపోయినట్లు తెలుస్తోంది. దీంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో ఎల్లారెడ్డిపేట గ్రామంలో విషాదం నెలకొన్నది. అ అమ్మాయి మృతదేహాన్ని చూడడానికి గ్రామస్తులు తరలివచ్చారు కన్నీరు పెట్టారు,

## రిపోర్టర్ మృతికి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నివాళి



**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ జూలై 05:** సిరిసిల్ల TV9 రిపోర్టర్ గా విధులు నిర్వహిస్తూ ఆకస్మిక మరణం పొందిన జర్నలిస్ట్ ప్రసాద్ మృతి పట్ల తిమ్మాపూర్ మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బత్తుల రాకేష్ ఆధ్వర్యంలో ప్రసాద్ మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ మౌనం పాటించి, కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు రాకేష్ మాట్లాడుతూ నిత్యం వార్తల సేకరణలో అంకితభావం చూపుతూ సమాజ శ్రేయస్సుకోసం పాటుపడుతూ ఆకస్మిక మరణం పొందిన జర్నలిస్టు కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు 20 లక్షల ఎక్స్గ్రేషియా తో పాటు, వర్కింగ్ జర్నలిస్టులకు ప్రమాద బీమా, జర్నలిస్టు భరోసా పథకం ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఈసీ మెంబర్ సిరిసిల్ల అనిల్ కుమార్, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ముసుకు లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు నాగెల్లి ఆంజనేయులు,సహాయ కార్యదర్శి కొంపల్లి సతీష్, గౌరవ సలహాదారు వేల్పుల రాజు, లంక స్వామి,జాప నాగరాజు,రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి



రామ కిష్టయ్య సంగన భట్ల

రానున్న రోజుల్లో భారీ వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉండటంతో గోదావరి తీర లోతంటూ ప్రాంతాలను పరిశీలించి, లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ , ముందస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించారు. ధర్మపురి మండల కేంద్రంలో శనివారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించి, ప్రమాదకర శిథిలావస్తలో ఉన్నందున ఆరు గదులను తక్షణమే కూల్చివేయాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు, ఆర్ అండ్ బి,అధికారులను మరియు సంబంధిత జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సానిటేషన్ అంశంపై అధికారులను అధికారులకు డ్రైనేజీ, కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచి పరిశుభ్రత కోసం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను నిర్మాణాన్ని వేగవంతం పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ధర్మపురి మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవంలో పాల్గొని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ చెట్లు నాటడం ఎంత ముఖ్యమో మన అందరి బాధ్యత అని అన్నారు.కలెక్టర్ ధర్మపురి కేంద్రంలో స్వయం ఉపాధితో అగరత్తులు తయారు చేస్తున్న వారిని కలసి, తయారీ విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారిని ప్రోత్సహిస్తూ మరింత పరిమాణంలో ఉత్పత్తి చేసి మార్కెట్‌లో నిలువబెట్టే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ధర్మపురి ఇన్చార్జ్ తహసిల్దార్ సుమన్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వివేకనంద స్కూల్‌లో బోనాల సంబరాలు



**చురుకలు ప్రతినిధి మెట్ పల్లి , జూలై 05 :** ఆషాడ మాసం సందర్భంగా పట్టణంలోని వివేకానంద హై స్కూల్ విద్యార్థులు ముందస్తు బోనాల పండుగ సంబరాలు నిర్వహించారు. శనివారం మహాలక్ష్మి అమ్మ ఆలయం వద్ద కు డప్పు సప్పులతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు పోతురాజుల వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఒడ్యాటి వేణుగోపాల్, డైరెక్టర్ శ్రీహరి, పాఠశాల ఇంచార్జ్ సంధ్య రాణి, నటరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల్లో జర్నలిస్టులను భాగస్వామ్యం చేస్తాం

## -రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) జూలై 5:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్ట్ లను ప్రభుత్వ పథకాలలో భాగస్వాములను చేస్తామని, వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వపరంగా తనవంతుగా కృషి చేస్తానని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులు అందరికీ భాగస్వామ్యం కల్పిస్తామన్నారు. రాజకీయాలకతీతంగా పాత్రికేయులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పత్రికలు ప్రజలకు వారధిగా పనిచేయాలని ఆయన సూచించారు. ప్రజల సంక్షేమం ఈ ప్రాంత అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై పాత్రికేయులు తమ ఆలోచన విధానాన్ని వార్తల రూపంలో అందజేయాలని కోరారు. మంథని ప్రాంత జర్నలిస్టుల సమస్యల కోసం తాను రాజకీయాలకు వచ్చినప్పటి నుంచి కృషి చేస్తున్నట్లు తెలిపారు గతంలో వారి అభివృద్ధి కోసం అనేక విధాలుగా సహకరించానన్నారు. మంథనిలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి సీఎస్ఆర్ నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. పాత్రికేయులకు ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ యువ వికాస్ పథకాల మంజూరు కోసం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇటీవల టియుడబ్ల్యూజే జిల్లా ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా ఉపాధ్యక్షుడు కొమురోజు చంద్రమోహన్, కోశాధికారి తగరం రాజు, కార్యవర్గ సభ్యులు లక్కాకుల నాగరాజు లను శాలువాలతో మంత్రి శ్రీధర్ బాబు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ఉపాధ్యక్షులు బర్ల సంపత్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శి గంధం అంజిబాబు, ప్రెస్ క్లబ్ సభ్యులు అంకరి ప్రకాష్, కంది కృష్ణారెడ్డి, ఆర్ల బాబు, పెండ్యాల రామ్ కుమార్, బాసాని సాగర్, ఒజ్జల శ్రీనివాస్, లింగాల సురేష్, దొరగొర్ల రవీందర్, కేసారపు రవి, బండారి సమ్మయ్యలు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతికత పట్ల విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలి





**-రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు**

**-డిజిటల్ పాఠశాలగా మంథని జడ్పీహెచ్ఎస్ ను తీర్చిదిద్దా**

**-ఏఐ టూల్స్, స్పోకన్ ఇంగ్లీష్ పై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించాలి**

**-మంథని పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని), జూలై-05:** ఆధునిక సాంకేతికత పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మంథని జూనియర్ కళాశాల మైదానంలో 35 లక్షల నిధులతో చేపట్టిన సింథటిక్ టెన్నిస్ కోర్టు, 10 లక్షలతో చేపట్టిన చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులకు, 4 కోట్ల 5 లక్షల 50 వేల రూపాయలతో చేపట్టిన రావుల చెరువు బ్యూటిఫికేషన్ పనులకు , 2 కోట్ల 99 లక్షల రూపాయలతో చేపట్టిన అయ్యగారి చెరువు బ్యూటిఫికేషన్ పనులకు , గంగపురి వద్ద 2 కోట్ల 55 లక్షల రూపాయలతో చేపట్టిన 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. మంథని పట్టణంలోని బోయిన్ పేట వద్ద 12 లక్షల రూపాయలతో నిర్మించిన చిల్డ్రన్ పార్క్, పోచమ్మ వాడ పాల కేంద్రం వద్ద ఉష ఇంటర్నేషనల్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మహిళ కుట్టు శిక్షణ కేంద్రాన్ని , సీతారామ సేవా సదన్ సౌజన్యంతో మంత్ర పురి పరిసర గ్రామ ప్రజలకు బ్రహ్మ తీర్థం ముక్తి దామం (గ్యాస్ ఆధారిత జ్వ లన యంత్రం) , జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో సీడ్స్ ఎన్.జి.ఓ ద్వారా 58 లక్షలతో నిర్మించిన అధునాతన డిజిటల్ క్లాస్ లు, లైబ్రరీని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,విద్యా , వైద్యం రంగాల పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని అన్నారు. పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని నమ్మకం కలిగిస్తూ బడి బాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మంథని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 25 మంది కొత్త విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుంచి వచ్చి చేరడం చాలా సంతోషకరమని అన్నారు.గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని అన్నారు. నిబంధనల ప్రకారం ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతులకు తన వంతు ప్రయత్నం చేస్తానని మంత్రి తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహించి నూతనంగా 10 వేల పైగా ఉపాధ్యాయ పోస్టులను మనం భర్తి చేశామని అన్నారు. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను మొదటి ఏడాదిలోనే భర్తీ చేశామని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు ఎక్కడ ఎటువంటి ఆరోపణలు రాకుండా పారదర్శకంగా పూర్తి చేసామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నూతన సాంకేతికతను నేర్పించాలనే లక్ష్యంతో మంథని బాలికల పాఠశాలలో 58 లక్షలతో డిజిటల్ క్లాస్ రూమ్ లను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగ్గా కంప్యూటర్ ల్యాబ్ , లైబ్రరీ మన విద్యార్థులకు అందుబాటులో ఉందని అన్నారు. భవిష్యత్తులో వచ్చే సాంకేతికతను అలవాటు చేసుకుంటూ పోటీ ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాలని అన్నారు.మంథని నియోజక వర్గంలో ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో డిజిటల్ క్లాస్ లను ఏర్పాటు చేయాలని, దీని కోసం సిఎస్ఆర్ నిధులు వినియోగిస్తామని అన్నారు. రోబోటిక్స్, డ్రైవర్ లెస్ కార్లు వంటి సాంకేతిక అంశాలు పిల్లలకు నేర్పాలని అన్నారు. మంథని లో ఉన్న ప్రోటో టైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ను విద్యార్థులు వాడుకోవాలని మంత్రి సూచించారు. ఏఐ టూల్స్ (కృత్రిమ మేధస్సు) పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని అన్నారు. టీచర్స్ కు కూడా ఏ.ఐ బోధన పై శిక్షణ అందిస్తామని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్ రావాల్సిన అవసరం ఉందని, దీని కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.మంథని పాఠశాలలో టీచర్లకు డిజిటల్ స్టాఫ్ రూమ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. మంథని పట్టణంలో చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ ఏర్పాటు చేశామని, 30 మంది యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. స్థానిక యువతకు , విద్యార్థులకు నైపుణ్యాలు పెంచితే పరిశ్రమలు కూడా ఇక్కడ అధికంగా వస్తాయని అన్నారు. పాఠశాలలో ఉన్న మిగిలిన క్లాస్ రూమ్ లను కూడా డిజిటల్ చేయాలని, డిజిటల్ పాఠశాలగా మంథని జడ్పీహెచ్ఎస్ ను తీర్చిదిద్దాలని మంత్రి ఆదేశించారు. పిల్లలు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలని, పెరుగుతున్న సాంకేతికతను ఉపయోగించాలని, దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.